తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల


ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

మంగళవారం 16 సెప్టెంబర్ 2025

పేజీలు : 08




Follow :





## వివేక్ ఇలాకాలో రైతులకు యూరియా కష్టాలు

**కోటపల్లి సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి రైతుల రాస్తారోకో చేశారు. నెల రోజులుగా తిరుగుతున్న అధికారులు యూరియా ఇవ్వడం లేదంటూ రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఫోన్ చేస్తే ఆటో వాళ్లు తీసుకొచ్చేది.రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులను భిక్షగాళ్ల లాగా తిప్పుతున్నాడు రైతులు యూరియా కోసం పడి కాపులు కాసిన రైతన్న వందల సంఖ్యలో వచ్చి భారీ ధర్నా చేపట్టడం వేసాము అని తెలిపారు. ఇక ఈ ధర్నా వల్ల ఒక్కసారిగా రోడ్డు మీద పడిన సంఘటన జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు సుమారు ఒక కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం నాటు వేసిన 30 రోజులు అవుతుంది సోమవారం ఉదయం కోటపల్లి మండల రహదారిపై రైతులు యూరియా కోసం రోజులు తరబడి తిరుగుతున్నారు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు యూరియా వచ్చేదాకా ధర్నా చేపట్టడం జరుగుతుంది. అయితే గత కొన్ని సమయానికి పంటకు యూరియా చల్లకపోవడం కోటపల్లి మండలంలోని అన్ని గ్రామాలు పంట చేతికి వస్తుందా రాదా అనే నమ్మకం లేదని మండల కేంద్రంలోని రైతులు రోడ్డెక్కినారు.

## పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి

- డీపీఆర్ పూర్తి కాగానే ముఖ్యమంత్రి ముందు నిర్ణయం
- దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- రైతులకు నష్టపరిహారం అందజేత



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీ తో పనులను ప్రారంభించడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డిపిఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మందికి ఇంచర్లలోని ఏకో పార్క్ వద్ద ప్రభుత్వ భూమి కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పట్టాలను అందచేశారు.

### రైతులకు నష్టపరిహారం అందజేత

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మండలంలోని ఇంచర్ల గ్రామ శివారులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు మిగతా 11లో..

## సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- హన్మకొండ అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి
- కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



**వరంగల్ బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 178 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్స్ ను జిల్లా అధికారులు తనిఖీచేయాలని, పనికి నివేదికను అందజేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి నిర్వహించనున్న రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పోషణ మాసం కార్యక్రమం అమలు చేయడం గురించిన వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలలో రోజువారిగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, జడ్పీ సీఈవో రవి, డీఈఓ వాసంతి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు.. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతులకు ఎమ్మెల్యే నివాళి



**గూడూరు,సెప్టెంబర్15(జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం,గోవిందపురం, దుబ్బగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జోషి తండాలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బానోతు లాల్య, ధారావత్ వీరన్న, కుటుంబాలను సోమవారం మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ వారి ఇంటికి వెళ్లి,బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి,భరోసాను కల్పించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని మనో ధైర్యంతో ముందుకెళ్లాలని అధైర్య పడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, నెక్కొండ మార్కెట్ మిగతా 11లో..

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల /మొగుళ్లపల్లి ( జనంసాక్షి)గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల లోనే బంగ్లా పల్లి గ్రామంలో ఎస్టి ఎస్డి ఎఫ్ నిధులు రూ 57.50 లక్షలతో బంగ్లా పల్లి గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయ కొట్టి ,సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. నియోజకవర్గం లోని పల్లెల్లో రవాణా సౌకర్యాలు బలోపేతం చేసేందుకు అంతర్గత రహదారుల పనులు వేగవంతం చేస్తున్నామని కొనియాడారు.

## ఇండ్లు కట్టుకున్న కూడా బిల్లులు రాకపోతే ఎట్లా

### కలెక్టర్కు బాధితుల ఫిర్యాదు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న కూడా సకాలంలో బిల్లులు రాకపోవడం తో అప్పుల పాలై ఇబ్బంది పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు .సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో గ్రీవెన్స్ సెల్ లో వరంగల్ నగరంలోని 41 వ డివిజన్ ఎస్సీ కాలనీకి చెందిన బాధితులు అందే ఝాన్సీ, పోలేపాక పుష్ప ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు నాలుగు నెలల క్రితం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఒక్కొక్కరం మూడు లక్షలు వెచ్చించి బేస్మెంట్ వరకు ఇల్లు నిర్మాణం చేసి మూడు నెలలు గడుస్తున్నా మొదటి దశ బిల్లు ఇప్పటివరకు రాలేదని చెప్పారు. జియో ట్యాగ్లో తమ లొకేషన్ నియరెస్ట్ అని వస్తుందని అందువల్ల బిల్లులు రావడంలో జాప్యం అవుతున్నట్లు సంబంధిత అధికారులు చెప్పారని ఈ సమస్య పరిష్కరించాలని పలుమార్లు ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో మరోసారి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని తమకు బిల్లులు సకాలంలో వచ్చేలా చేసి తమ ఇండ్లు పూర్తిగా నిర్మించుకునేలా చేయాలని బాధితులు ఝాన్సీ, పుష్ప వేడుకుంటున్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

### వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు



**ములుగు,వెంకటాపూర్,సెప్టెంబర్15(జనం సాక్షి):** అధికారులు సమన్వయంతో పనిచేయాలని వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు సూచిం చారు .ఇటీవల వెంకటాపూర్ తాసిల్ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన రెవిన్యూ అధికారులతో ఆయన సోమవారం ప్రత్యేకంగా సమావే శమై వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ జిపిఓగా నూతన విధుల్లో చేరిన అధికారులు తమ తమ గ్రామంలో ప్రజల సంక్షే మం కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోస ం జిపిఓ లు నిరంతరం శ్రమించాలని అన్నారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సంక్షేమం కోసం జీపీవోలు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి భూ సమస్య పైన ప్రత్యేక అవగాహనతో ముందుకు పోయి రైతుల భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని అన్నారు. వీధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. అనంతరం నూతనంగా విధుల్లో చేరిన జిపిఓలతోపాటు ఆర్ఐ సుధాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ కారణంలోని వివిధ అంశాలపై తాసిల్దా ర్ రెవెన్యూ సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించి వివిధ కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించారు.

## ఫెన్షన్లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి

### పదవికి వెంటనే రాజీనామా చేయాలి

**తొర్రూరు ,సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి విహెచ్పీఎస్ తోరూర్ మండల అధ్యక్షులు జెల్లా ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ విహెచ్పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న ఎమ్మార్పీఎస్ తోరూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత స్థానిక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అనుమండ్ల యశస్విని రెడ్డి కలిసి విహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు మెమోరండం ఇవ్వడం జరిగినది మాకు న్యాయం జరిగేలా చూడమని స్థానిక ఎమ్మెల్యే మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ నాయకులు ధర్మారపు విష్ణు, జాటోతు సుమన్ ,మల్సూరు సోమ్లి ,రాజమ్మ, అస్లీ ,చేయూ త పెన్షన్ దారులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబురాల కోసం ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాల ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న ఈ ఉత్సవాల సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన తదుపరి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. కాబట్టి గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతులమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారులు, వీధి లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా చర్యలు, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ముఖ్యమైన కూడళ్లను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని కోరారు. అలాగే విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక, ట్రాఫిక్ నియంత్రణ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేద్కర్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వీక్షించేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే మనందరి లక్ష్యమని పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ ఓ టు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ మీటింగుల ఒప్పందాల ను అమలు చేయాలి

### కార్మికులకు మెరుగైన లాభాల వాటా ప్రకటించాలి

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):**గత స్ట్రక్చర్ మీటింగ్లో జరిగిన ఒప్పందాల కు సర్కులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోనికేటీకే 1 గని ఫస్ట్ షిఫ్ట్ లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సదయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కు మార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సింగరేణి యాజమాన్యంతో మూడుసార్లు స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని అందులో ఒప్పుకున్న సమస్యలను యాజమాన్యం పరిష్కరించలేదని అందుకనే సీఎండి తో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఒప్పుకున్న ఏ హామీకి సర్క్యులర్ జారీ చేయలేదని, కార్మిక సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. కార్మికులకు రావలసిన వాస్తవ లాభాలు ప్రకటించి వెంటనే మెరుగైన లాభాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని మానుకొని తక్షణమే స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో సమ్మె కైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రాజ్కుమార్ హెచ్చరించారు. అనంతరం జరిగే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గంగసరపు శ్రీనివాస్,పిట్ సెక్రటరీ సదయ్య పిట్, టెంపుల్ ,సేఫ్టీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు కార్మిక వర్గం పాల్గొన్నారు.

## ఆత్మీయ సేవ సొసైటీ కీ ఎన్టీఆర్ నేషనల్ అవార్డు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):**ఆత్మీయ సేవ సొసైటీ చేస్తున్న సేవలకు అరుదైన గౌరవం సోమవారం నాడు విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు భయ్యాన మహేందర్ ను ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ఎంపిక చేసి అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గత 8 సంవత్సరాలుగా ఆత్మీయత సేవా సొసైటి చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు గ్రహీత బయ్యన మహేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది రావడానికి ముఖ్యకారకులైన సొసైటి సభ్యులకు, సొసైటి దాతలకు, మిత్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తో మరింత బాధ్యత నాపై మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో సేవలను విస్తరిస్తూ మాకు సాధ్యమైనంతవరకు సేవ చేస్తామని అన్నారు . ఇది ఆత్మీయత సేవా సొసైటి లభించిన మూడవ నేషనల్ అవార్డు అన్నారు.

# సమయపాలన లేని గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది: 'టైమ్‌పాస్' ఉద్యోగమా



మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):మహ బూబా బాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమయపాలన అనేదే కనిపించక పోవడం స్థానిక ప్రజలను ఆందోళనలో పడేసింది. ఉదయం ఆలస్యంగా హాజరవుతూ, మధ్యాహ్నం ముందే వెళ్లిపోతున్న సిబ్బంది,పని పట్ల గౌరవం లేకుండా టైమ్‌పాస్ ఉద్యోగంలా వ్యవహరిస్తుండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలకు అవసరమైన సేవలు అందించాల్సిన బాధ్యత గల శాఖలో ఇటువంటి నిర్లక్ష్య వైఖరి గమనించదగ్గ విషయం. కార్యాలయానికి వచ్చిన ప్రజలు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పలు దఫాలు తిరుగాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, సిబ్బంది నిబంధనలను తుంగలో తొక్కుతున్నట్లు స్థానికులు అంటు న్నారు.ఉదయం పదకొండున్నర అయినా వేళకు రావడం లేదు, వచ్చినవాళ్లు కూడా రెండు గంటల్లో వెళ్లిపోతున్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగమా? లేక వీరికి టైమ్‌పాస్ కేంద్రమా? అంటూ గిరిజన గ్రామం నుంచి వచ్చిన రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారుగిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది బాధ్యతారాహిత్యంపై శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమయపాలన పాటించని ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భూపాలపల్లి ఏరియా లో పర్యటించిన జనరల్ మేనేజర్ సెక్యూరిటీ



భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):సింగరేణి భూపాలపల్లిలో పర్యటిం చిన జనరల్ మేనేజర్ సెక్యూరిటీ భూపాల పల్లి ఏరియా లో సెక్యూరిటీ పై సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భ ంగా భూపాలపల్లి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళి మోహన్ , సీనియర్ ఇన్స్పెక్టర్ లక్ష్మి రాజాం, జమేదార్ లు బుచ్చయ్య , రవీందర్ , ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఆహ్వానిం చారు. అనంతరం జిఎం సెక్యూరిటీ భూపాలపల్లి ఏరియా పర్యటిస్తూ సెక్యూరిటీని సమీక్షించి అక్కడికి అక్కడ సలహాలు సూచనలు చేస్తూ ఏరియా లోని అన్ని చెక్ పోస్ట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భద్రతను పటిష్టం చేయడానికి పలు చర్యలు తీసుకుంటాం అన్నారు. రానున్న రోజుల్లో 64 అత్యాధునిక 'ఫ్యాబ్రికేటెడ్ చెక్ పోస్ట్' గదులను కొనుగోలు చేసి, వాటిని ఏరియాలకు పంపిస్తామన్నారు. అంతేకాకుండా, భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అతిత్వరలో 200 మంది కొత్త సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోనున్నట్లు తెలిపారు. పర్మనెంట్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా, నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.

# బతికుండగానే చనిపోయినట్టు చిత్రీకరణ

**అన్న పేరున ఉన్న ఆస్తి కూడా తమ్ముడు రాయించుకున్న పరిస్థితి**
**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో సంఘటన**
**వరంగల్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితుడు రమేష్**



వరంగల్ బ్యూరో, సెప్టె ంబర్ 15 (జనం సాక్షి) నేను బతికుం డగానే చనిపోయినట్టు చిత్రీకరి ంచి నా ఆస్తిని తమ్ము డు రాయించు కున్నా డని తనకు న్యాయం చేయాలంటూ వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమ వారం గ్రీవెన్స్ సెల్ లో భాగంగా ఫిర్యాదు చేసి న సంఘటన చోటు చేసుకుంది.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దునూరి రమేష్ సర్వేనెంబర్ 38/1/2, 39/2/1 లోని తన తండ్రి రాజయ్య పేరు మీద 1ఎకరం 10 గుంటల భూమి ఉందని తనతో పాటు ఇద్దరు తమ్ముళ్ళు యుగేందర్ ప్రశాంత్ కూడా ఉన్నారని ఇందులో తన తండ్రి 2021లో మరణించగా తన తమ్ముడైనటు వంటి యుగంధర్ తన తండ్రి పేరు మీద ఉన్న ఆస్తిని ముందుగా తన తల్లి అయినటువంటి సూరమ్మ పేరా పట్టా చేయించి ఆ తర్వాత యుగేందర్ తన భార్య పరిపూర్ణ పేరుమీద తమకు ఎవరికీ తెలవకుండా మార్చుకున్నట్లు బాధితుడు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే తాను బతికుండగానే చనిపోయినట్టు మండల గిర్దావరి పంచ నామాలో తప్పుడు సమాచారం ఇచ్చి తనకు అన్యాయం చేసినట్లు తెలిపాడు.తనకు రావలసిన 20 గుంటల భూమిని లేకుండా చేశాడని చెప్పాడు. తనకు న్యాయం చేయాలని కోరుతూ నెల రోజుల క్రితం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కూడా ఫిర్యాదు చేశానని ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితుడు రమేష్ కన్నీటి పర్యంతమయ్యాడు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని తనకు రావలసినటువంటి భూమిని తనకు చెందేలా చేయడంతో పాటు తాను బతికుండగానే చనిపోయినట్టు చిత్రీకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు రమేష్ వేడుకుంటున్నాడు.

## విలేకరులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని నిరసన




ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి): టీ న్యూస్ విలేకరులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం (%TUWJ%) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆవరణముందు మీడియా ప్రతినిధులు, విలేకరులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బేత రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత కవరేజ్ కోసం వెళ్లిన టీ న్యూస్ విలేకరి సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. కావున ఆయనపై పెట్టినఅక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని %TUజెీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విలేకరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ కోర్సులకు రాత పరీక్ష

## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో



భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):వృత్తి శిక్షణ కోర్సు లకు రాత పరీక్ష నిర్వహిం చిన సింగరేణి సేవా సమితి ఈ ఆర్థిక సంవత్స రానికి సంబంధించి భూ పాలపల్లి ఏరియా సుభాష్ కాలనీ ఎండి కోటర్స్ నందు మహిళలకు వృత్తి శిక్షణ రాత పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి హాజరైనారు.ఈ పరీక్షలకు 148 మంది మహిళలు వివిధ కోర్సుల్లో మహిళలు హాజరై టైలరింగ్ ,ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీ షియన్, మగ్గం వర్క్, డిటిపి , జ్యూట్ బ్యాగ్ ,కోర్సుల పరీక్షకు హాజరయ్యారు . అనంతరం పర్సనల్ మేనేజర్ మాట్లాడు తూ. మహిళలు శిక్షణ పొందిన తర్వాత . స్వయంగా ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమ ంలో ముందు ఉంటుందని ఇకపై అనేక కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, భూపాలపల్లి సేవా సమితి కోఆర్డినేట్ ఆఫీసర్, పి.శ్రావణ్ కుమార్, ఖాదీ గ్రామోద్యోగ్, రాజు,సేవా సెక్రెటరీ, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు

ఖానాపూర్ రూరల్ 15 సెప్టెంబర్ (జనం సాక్షి):ఖానాపూర్ మండలం లోని అంగన్వాడీ టీచర్లకు పోషన్ భి పడాయి భి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని ఖానాపూర్ సి డి పి ఓ శ్రీలత అన్నారు.ఖానాపూర్ సెక్టార్ పరిధి లోని ఖానాపూర్ పెంబి మామడ మండలం లోని అంగ న్వాడీ టీచర్లకు పిల్లల పెరుగుదల పోషక ఆహారం ప్రీ స్కూల్ విద్య గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శామల,రజిని,ఉన్నారు.

# ఎం జె బిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

## మెనూ పాటించకపోవడం పై ఆగ్రహం



ఖానాపూర్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి)మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో ప్రైవేటు భవనంలో ఉన్న గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేసిన సందర్భంగా పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారిలో ఉన్న విద్యా నైపుణ్యతను పరిశీలించారు. వారితో కలిసి అల్పాహారం చేస్తున్న క్రమంలో రోజువారి మెనూలో భాగంగా సోమవారం విద్యార్థులకు అందించవలసిన పులిహోరకు బదులు పప్పు అన్నం పెట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్య తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్ పరిసరాలను, సరుకులను పరిశీలించి నాణ్యత పాటించాలని సూచించారు. పాఠశాలకు వచ్చిన కోడిగుడ్లను పరిశీలించి నాణ్యమైనవి సరఫరా చేయాలని సూచించారు. సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండి విద్యను బోధించాలని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయుల మన్ననలు పొందే విధంగా విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలనే ఏకైక లక్ష్యంతో మెనూ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాంటి ప్రభుత్వ లక్ష్యానికి అవరోధాలు కలిగే విధంగా మెనూలో తేడా చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. మెనులో తేడా విషయంలో ప్రిన్సిపల్ సంతోష్ మాట్లాడుతూ పులిహోర స్థానంలో పప్పు అన్నం పెట్టింది వాస్తవమేనని దీనికి సంబంధించి సదరు కాంట్రాక్టర్ పై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.



### ఆడెల్లి దేవాలయానికి..

## 33 లక్షలల 35 వేలు ఆదాయం



**సారంగాపూర్, సెప్టెంబర్15 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ దేవస్థానంలో సోమవారం నిర్వహించినటువంటి వేలం పాటలో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు ప్రవీణ్ గౌడ్ 15,21000, పేలాలు పుట్నాలు అమ్ముకునే హక్కులుగాను నరేష్ 1,45000, బొమ్మలు కంకణాలు సిడి ల ఫోటోలు అమ్ముకునే హక్కు రాము 4,86000, టోల్ టాక్స్ వసూలు చేసుకునే హక్కు నరేష్ 13,81000 దక్కించుకున్నారు. ఇట్టి నాలుగు వేలం ల ద్వారా 33,35000 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రమేష్ , ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, గ్రామస్తులు వేలం లో పాల్గొన్నవారు తదితరులు ఉన్నారు.

## ఎరువుల కోసం బారులు తీరిన రైతులు



**దస్తురాబాద్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీ కేంద్రంలో యురియా అందుబాటులో ఉంచడంతో సోమవారం రైతులు అధిక సంఖ్యలో వచ్చి యూరియా బస్తాలు కొనుగోలు చేయుటకు బారులు తీరారు. చాలా రోజుల తరువాత ఈ బస్తాలు అందుబాటులో ఉండడం చెత ఒకేసారి రైతులు కేంద్రం వద్ద యూరియా కొరకు పడిగాపులు కాసారు. సిబ్బంది తక్కువగా ఉండడం, రైతులు తక్కువ సమయంలో ఎక్కువమంది రావటం వల్ల ఇబ్బందులు పడ్డామని రైతులు వాపోయారు. యూరియా కొరకు రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ లు, ఆటో లు, ద్విచక్ర వాహనాలు తీసుకుని రావటం, నిలిపి ఉంచే స్థలం లేక కొంత ఇబ్బంది కలిగిం దని రైతులు వాపోయారు. కేంద్రం దగ్గరలో స్థలం ఉండే విదంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వల్ల ఎవరికి ఇబ్బంది కలుగకూడదని రైతులు తెలిపారు.

## నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



**సారంగాపూర్,సెప్టెంబర్15 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలానికి నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి మేడంకు సోమవారం కొట్ట బి గ్రామస్తులు రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అడెల్లి పోచమ్మ అమ్మవారి మెమెంటోను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీకాంత్,దయాకర్ రెడ్డి,రాజారెడ్డి,నర్సారెడ్డి పాల్గొన్నారు

## అప్పుడే మంచిగుండే

**కోటపల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కోటపల్లి మండలం మల్లంపేట్ గ్రామంలో చెన్నూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆదేశానుసారం, బీ ఆర్ఎస్ పార్టీచెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి రాజా రమేష్ అన్న గ పిలుపు మేరకు మల్లంపేట్ మాజీ సర్పంచ్ అక్కల మధుకర్ మల్లంపేట్ సోషల్ మీడియా ఇంచార్జి ఆకుదారి చందు ఆధ్వర్యంలో అప్పుడే మంచిగా ఉండే మా ఊరు నుండే పోరాటం లో భాగంగా మల్లంపేట్ గ్రామం లో గడప గడప తిరిగి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్దపు హామీల పై పిర్యాదులు స్వీకరించడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర పాఠ్యంశాలలో చేర్చాలి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాలలో చేర్చాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జిల్లా కౌన్సిల్ సభ్యుడు, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు డిఆర్ శ్రీధర్ అరుణ పతకాన్ని ఆవిష్కరించగా, రామ టాకీస్ ముందు అరుణ పతకాన్ని జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, చిప్ప నర్సయ్య, డిఆర్ శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణలో భూమి కొరకు, రైతు కూలీల విముక్తి కొరకు నైజాం నిరంకుశ పాలనకు, జమీందారులు, జాగిర్దారులు, దొరలు సాగించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బందుకులు పట్టి సాగించిన మహోన్నతమైన సాయుధ రైతాంగ పోరాటాలు చేసి 4500 మంది కమ్యూనిస్టులు నేలకొరిగారని అన్నారు. మూడువేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేసింది తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ చరిత్రను మరుగున పడిపోకుండా పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థిలకు బోధించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 దినాన్ని విలీనోత్సవముగా పరిగణించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలన్నారు. మహోన్నతమైన పోరాటానికి మతతత్వ పార్టీలు దీనిని హిందూ ముస్లిం కొట్లాటగా వక్రీకరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోరాటానికి మతతత్వ పార్టీలైన భాజపా, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లకు ఏ సంబంధం లేదని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ, పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాబు, సీనియర్ నాయకులు జూపాక కొమరయ్య, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జిల్లా కార్యదర్శి జిసి మాణిక్యం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల రాజేశం, కొండు బానేష్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజ్యం, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూరు రాంచందర్, శనిగారపు రాజేందర్, నాయకులు అందుగుల రాజేందర్, గుండా ప్రశాంత్, నస్పూరి భూదేవి, ఉప్పుల శంకర్, రవీందర్, కలువల రాయమల్లు పాల్గొన్నారు.

## వికలాంగులకు నూతన పెన్షన్లు మంజూరు చేయాలి

- వికలాంగులకు పెన్షన్ 6000 పెంచాలి
- వృద్దులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు,4000 వేల పెన్షన్ పెంచాలి
- తాహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేస్తున్న వికలాంగులు
- ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య
- వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్



**గూడూరు,సెప్టెంబర్15(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు, వృద్దులకు,ఒంటరి మహిళలకు,బీడీ కార్మికులకు, వితంతువులకు పెన్షన్ పెంచుతామని చెప్పి పెంచలేదని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య, వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు.సోమవారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఎమ్మార్వో నాగభవానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి 22 నెలలు కావస్తున్న,నూతన పెన్షన్లను పెంచలేదని,ప్రస్తుత పెన్షన్లు చాలీచాలక దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని,వికలాంగులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,ఇప్పటికైనా వికలాంగుల బాధలను అర్థం చేసుకొని నూతన పెన్షన్ల దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పింఛన్లను మంజూరు చేయాలని,లేనియెడల రాబోయే రోజులలో వికలాంగుల సత్తా ఏంటో చూపిస్తామని ప్రభుత్వాన్ని చూపిస్తామని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా

### పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామం లో వడ్డేపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి,గారె నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజవెల్లి ప్రసాద్,కోలా సంపత్,మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్ల స్వామి, చందు రామ్,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి,ఎండీ యకూబ్,దికొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య స్థానిక నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పెన్షన్ దారుల మహాధర్నా



**పరకాల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** వికలాంగులు, వృద్దులు, చేయూత, పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని కోరుతూ సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పరకాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పరకాల మండల ఇంచార్జి అంకిల రాజు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పెన్షన్లను పెంచాలని కోరారు. వికలాంగులకు 6000, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4000 చెల్లించాలని, పూర్తి కండరాల క్షీణిత కలిగిన వారికి 1500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పరకాల మండలం కో ఇన్చార్జి సుంచు రజని కుమార్, విహెచ్పిఎస్ నాయకులు చిలుక కుమారస్వామి, ఒంటేరు సమ్మయ్య, గోపి, సారయ్య, భద్రయ్య, మొగిలి సిపి హెచ్ ఎస్ నాయకులు హేమా,పూల, సారమ్మ, పాల్గొన్నారు.

# కళాశాలల నిరవధిక బంద్




**తొర్రూరు,15 సెప్టెంబర్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు సమత డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు అందరూ ఫీజు రియం బర్స్మెంట్ వెంటనే చెల్లించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బందు మంగళవారం నుంచి పాటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం పీజీ,డిగ్రీ , జూనియర్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడం వల్ల రాష్ట్రంలోని అనేక కళాశాలలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరు కుపోయాయి. ఈ సమస్య మాకు మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది కళాశాలలకు, లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించినది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలను నడపడం ఒక అసాధ్యమైన పనిగా మారింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపో తున్నాము. అద్దె, విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులన్నీ పెండింగ్లో పడిపోయా యి. దీనివల్ల కళాశాల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోయి, అప్పుల పాలయ్యా యి. చాలా కళాశాలలు తమ ఉనికిని కోల్పోయి, మూతపడే పరిస్థితికి వచ్చాయి. కొన్ని కళాశాలలు ఇప్పటికే మూతపడ్డాయి. ఈ దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధా న కారణం. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి రాష్ట్రంలోని పేదలకు , మధ్యతరగతి కుటుంబం వారికి ఏమేమి అవసరమో అని చూసి ముఖ్యంగా విద్యా ,వైద్యానికి ప్రాధాన్యత నిస్తూ తను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఈ యొక్క ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఎంతో ముందు చూపుతో ప్రవేశపెట్టారు. ఈ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఒక వరంలాంటిది. ఈ పథకం లేకపోతే, చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యేవారు. కానీ, ఇప్పుడు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు ఆర్థికంగా బలహీనపడి, విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించలేకపోతున్నాయి. ఇది నేరుగా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతోంది. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం లభించకపోతే, ఉన్నత విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రస్తుతం కళాశాలల కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మా ఆర్థిక పరిస్థితి, మా ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఈ సమస్యపై ప్రభుత్వానికి విన్నవించు కున్నా స్పందన లేదు. ఇప్పటికైనా మా సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేరుస్తూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ముట్టడి

- పెన్షన్ల పెంపు పై డిమాండ్
- ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** వికలాంగుల పింఛన్ను రూ. 6,000కి,వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు, నేతకార్మికులు సహ ఇతరుల పింఛన్ను రూ.4,000కి పెంచాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇన్ఛార్జ్ మాట్ల వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జి వెంకటస్వామి ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం తలుపులు మూసి ఒక గంటపాటు నిరసన కార్యక్ర మం చేపట్టారు. అనంతరం కార్యాలయాన్ని ముట్టడించి తహసీల్దారు రాజేష్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పింఛన్ను రూ.4,000 నుంచి రూ.6,000కి, ఇతరుల పింఛన్ను రూ.2,000 నుంచి రూ.4,000కి పెంచుతానని బహిరంగ సభల్లో హామీ ఇచ్చారు. కానీ 22 నెలలు గడిచి నా ఆ హామీ అమలు కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ముట్టడులు, ర్యాలీల ను పట్టించుకోకుండా ప్రభుత్వం మౌనం వహిస్తోంది అని విమర్శిం చారు.ప్రస్తుతం అందుతున్న పింఛన్తో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు మందులు కొనడానికీ, తిండి తినడానికీ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో సీఎం చంద్రబాబు నాయుడు వికలాంగుల కు రూ.15,000 పింఛన్ ఇస్తున్నారు. తెలంగాణలోనూ కొత్త దరఖాస్తులను ఆమోదించి వెంటనే పెంపును అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పెండ్యాల కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి కుమార్, విహెచ్ఎస్ మండల అధ్యక్షులు రంగు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి రాజు, గొల్లిన రాజయ్య, పెద్ది బిక్షపతి, సత్యం, రాజు రెడ్డి, కనుకవ్వ, ప్రవీణ్, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూ రి పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు సకాలంలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అలాగే దళారీలను నమ్మి మోసపోవద్దని స్వయంగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు నిర్మిస్తామని ఇది ఆరంభం మాత్రమేనని ఇండ్లు రానివారు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకుముందు పట్టణంలోని బొడ్డోని కుంట ప్రాంతంలో నిర్మాణం ప్రారంభించిన బస్తీ దవాఖాన నిర్మాణాన్ని గంగపుత్ర సంఘం వారు నిలిపివేయడంతో వీడిసి సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎవరి అనుమతులు లేకుండా ప్రభుత్వ ప్రమేయం లేకుండా మీరు ఎలా తీర్మానాలు చేస్తారని వీడీసీ సభ్యుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగానే ఆసుపత్రి నిర్మాణం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినప్పటికీ అది అధికారి కంగా శాఖల ద్వారా కేటాయింపబడాలి తప్ప సొంత నిర్ణయాలు చేపట్టకూడదని ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడి ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని అధికారికి నిక్కచ్చిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికెని దయానంద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్ లతోపాటు తహసిల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎంపీడీవో రత్నాకర్ రావు, తదితరులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు




**భూపాలపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం , విద్యారంగం సమస్యల పైన ఐటిఐ కాలేజీ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 67 ఏటిసి లలో. ఒక్కొక్క ఏటీసీలో మొత్తం ఆరు కోర్సులు ఆ ఆరు కోర్సుల్లోని విద్యార్థులకు మొత్తం మంది ఒక్కొక్క చొప్పున 172 మంది విద్యార్థులు ఉంటున్నారు.. ఇలా చూసుకున్నట్లయితే రాష్ట్ర మొత్తం ఉన్న ఏటీసీల్లో విద్యార్థుల సంఖ్య 11.524 విద్యార్థులు నిరుపేద విద్యార్థులు చదువు కుంటున్నారు. వీటికి పూర్తి సౌకర్యాలతో స్కాలర్షిప్ కనిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వికలాంగులకు పింఛన్ పెంచి ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి

**మహదేవపూర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ఫింఛన్ పెంచి ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన మాట నిలబెట్టుకోలేదని సోమవారం రోజున ఎమ్మార్పీఎస్. విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాం గులంతా హాజరై మహదేవ పూర్తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వంశీ కృష్ణ గౌడ్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చాలా దురదృష్టం మైన జీవితం గడు పుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతో ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్ర ప్రభు త్వం వెంటనే పింఛన్లు పెంచి ఇవ్వాలని నూతన పింఛన్లు కూడా అమ లు వారు డిమాండ్ చేశారు. వికలాంగులు 22 నెలల నుండి మీరు ఇచ్చిన మాట నమ్మకంతో ఇప్పటివరకు ఉన్నామని బాధను అర్థం చేసు కోక మమ్మల్ని ఇబ్బంది పెడుతూ అన్ని విధాలుగా అంగవైకల్యం కలిగి కలిగి ఉన్నప్పటికీ నా బాధను పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభు త్వం వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో విహెచ్పిఎస్ బెగులూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కం బాబు. అంబటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షు లు తిరుమల చారి. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్ మహదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకుంట సదన్ ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్ అధ్యక్షులు కొలుగురి శ్రీకాంత్. లింగాల సాగర. చింతకుంట్ల సాయి. మంతిని ప్రణయ్. వికలాంగులు. వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలు. పాల్గొంటున్నారు.



## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శించిన ఎంపీ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప రమేష్ ను సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఇటీవల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప తండ్రి మాదరబోయిన రాజం అనారోగ్యంతో మృతి చెందడంతో రాజం మృతికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థుల చేత అమ్మ పేరుతో మొక్క




**పెంచికల్ పేట్ సెప్టెంబర్, 15, (జనంసాక్షి):** అమ్మ...మొక్క...భూమాత, ఈ మూడింటికి మధ్య, సరూపత్యత ఉంటుంది, అమ్మ కుటుంబానికి బాధ్యత వహిస్తే, మొక్కలు పర్యావరణాన్ని, కాపాడు తాయి. భూమాత, జీవారసులని కాపాడుతుంటుందని, ఈ మూడింటికి ముడి పెట్టి. ఏక్ పేడ్ మాకే నామ్ అనే గొప్ప కార్యక్రమాన్ని , అమ్మ పేరుతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తీసిన గొప్ప కార్యక్రమని అన్నారు. మండలంలోని ఎల్కపల్లి కిరణ్ మేడర్న్ ఇంగ్లీష్ మీడియం, పాఠశా లలో జిల్లా అదనపు కలెక్టర్, విద్యాశాఖ ఆదేశాల మేరకు, సోమవారం రోజున, విద్యార్థుల, చే, తమ పాఠశాలలో 120, మొక్కలు నాటడం జరిగిందని, పాఠశాలలో కరెస్పాండెడ్, వేముల. సాయికిరణ్, అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ఒక్కో మొక్కకు, విద్యార్థుల తల్లి పేరు మీద నాటడం అనేది, గొప్ప నిర్ణయమని, చెట్టు నాటడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని విద్యార్థుల కు వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమం లో, తహసీల్దార్, తిరుపతి,ఎఫ్. ఎస్. ఓ, ఆస్మా, బిట్ అధికారి, అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్ గౌడ్

**గూడూరు, సెప్టెంబర్15 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.మల్లయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో,జ్ఞాపికతో ఘనంగా సన్మానించిన అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి ఉత్తమ ఉపాధ్యాయుడు మల్లయ్య కృషి చేయడం అభినందనీయమని అన్నారు.మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఇక్కడి పాఠశాలలోనే ఉన్నారని,ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బుడిగె సతీష్ గౌడ్ అన్నారు.గతంలోనూ పాఠశాల అవసరాల కోసం రూ.20వేల ఆర్థిక సాయంతో పాటు సొంత ఖర్చులతో పాఠశాల భవనానికి పెయింటింగ్ కుడా వేయించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్నా, వారి అవసరాలను తీర్చేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, అర్రెం వీరస్వామి,బొల్లి సారయ్య,సమ్మెట శ్రీను,భూపతి శ్రీను,బత్తుల రామన్న,గుర్రం ప్రభాకర్,పొడకంటి క్రాంతి,గణేష్,లోకేష్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

- పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు
- గద్దల సుకుమార్ మాదిగ



**ఆత్మకూరు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో మానవత్వం లేని ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం రోజు ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు చేయూత పెన్షన్ తీసుకునే వందల మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఒక్క ఓటు కూడా వేయరని హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి మొండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు .అనంతరం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి కి కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ అర్షం చిరంజీవి , ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ , విహెచ్పిఎస్ నాయకులు సిద్ధోజు రాజమౌళి ,ముద్దం లింగమూర్తి యాదవ్ ,అరిశం సారమ్మా ,అరిశం భద్రమ్మ , విహెచ్‌పిఎస్ , సిపిహెచ్‌పిఎస్ ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం




**శాయంపేట ,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్ధులకు ,వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత ,గీత కార్మికుల పెన్షన్ పెంచాలని అదేవిధంగా పెన్షన్ కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయాలని ఎమ్మార్వో సత్యనారాయణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పెన్షన్ పెంచాలని ,ప్రభుత్వం వచ్చి 22 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం చాలా బాధాకరమన్నారు. వికలాంగులు వృద్ధులు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి మానవత్వం లేదని గుర్తు చేస్తున్నామన్నారు. వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు పాల్గొని, సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి కుమారస్వామి, పొతుల మంజుల , ఎర్ర తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**పరకాల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని అక్రమ నిర్మా ణాలను మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ అనుమతి లేకుండా నాలాల ను ఆక్రమించి ఇండ్లు



నిర్మించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పట్టణ ప్రజలు ఇండ్ల నిర్మాణం తప్పనిసరిగా మునిసి పల్ అనుమతి తీసుకోనీ, నిబంధనల మేరకే ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**పరకాల, సెప్టెంబరు 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం పర్కాల అమర ధామం లో మండల అధ్యక్షులు పెండ్యాల రవీందర్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండలో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావు న ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందిం చాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండ ల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు సాంబయ్య,శ్రీరాముల పైడి, మహంకాళి మొగిలిలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని ఆపాలని కలెక్టర్ కు వినతి

**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పట్టణంలోని శాంతినగర్ కాలనీ బొడ్డనికుంట లో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. అక్రమ నిర్మాణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని కుంటలు ఎలాంటి కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కు గంగపుత్ర సంఘం తరపున ఫిర్యాదు చేసి అక్కడ నిర్మాణం చేస్తున్నటువంటి నిర్మాణాలను తక్షణమే నిలివేయాలని కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను కోరినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

# మహిళలకు స్వయం సహాయక సంఘాలు మేలు

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**రాయపర్తి,సెప్టెంబర్ 15(జనంసాక్షి):** స్వయం సహాయక సంఘాలతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మదర్ యూనిట్స్ పంపిణీ మహిళా శక్తికే సమాజ అభివృద్ధికి పునాది అని,గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం,సమాజం ముందుకు సాగుతుందని అన్నారు.ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక సుస్థిరతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు.మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు,ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు.మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుంది.పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేలా నేను కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఏపీఎం రవీందర్,తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,ఎవో వీరభద్రం,ఎంపీవో కూచన ప్రకాష్,డిపో మేనేజర్,బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు హమ్య నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు బోమ్మెర కళ్యాణ్,నాయకులు కృష్ణమాచార్యులు,ముద్రబోయిన వెంకన్న,ఆకుల సురేందర్ రావు,గారే బిక్షపతి,మహెందర్ రెడ్డి,నయిమ్, ఉస్మాన్,మహిళా నాయకులు మునితా,వనజారాణి,గ్రామ ప్రజలు, నాయకులు,మండల సమాఖ్య ప్రతినిధులు,బ్యాంక్ అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ పంపిణీ




**పరకాల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పరకాల పట్టణ మాజీ కౌన్సిలర్ కోడూరి మల్లేశం ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని పరకాల పట్టణం ఒకటో వార్డులోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ చేతుల మీదుగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ కోడూరు మల్లేశం ఎంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని, విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు భాస్కర్, పాఠశాల హెడ్మాస్టర్ చక్రవర్తుల మధు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కల్పన, సంధ్య, శారద, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 పై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలందించాలని ఎవరైనా వెళ్ళిపోయినా, కొత్తగా చేరినచో డాక్టర్లను గాని, స్టాఫ్ ను గానీ యాడ్ చేయించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగునటువంటి ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం మహిళలకు అందించు నటువంటి సేవలకై స్పెషలిస్టులైన డాక్టర్లు తమ సేవలను అందించాలని కోరారు. అల్ట్రాసౌండ్ మిషన్స్ ఉపయోగిస్తున్న హాస్పిటల్స్ విధిగా ఫారం ఎఫ్ ఆన్లైన్ చేయాలని, రిపోర్టును ఆఫీసులో ప్రతినెల మూడో తేదీ లోపు సబ్మిట్ చేయా లని తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్స్ విధిగా ప్రతి నెల మూడో



తేదీ లోపు ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోరినటువంటి, ఆసుపత్రిలలో 50శాతం రాయితీ వైద్య సేవల గురించి కూడా చర్చించారు. తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు, మేనేజ్మెంట్ డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ఇన్చార్జి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పై తనిఖీలు

- నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరణాలల్లో తనిఖీ నిర్వహించిన ఎస్ఐ చల్ల రాజు



**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్ 15(జనంసాక్షి):** సోమవారం రోజున మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ డాగ్ సహాయంతో వెంకటాపూర్ మండలంలోని నల్లకుంటలో వివిధ కిరాణ షాపులను, అదేవిధంగా వెంకటాపూర్ మండలం మీదుగా వెళుతున్నటువంటి వివిధ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలలో వెంకటాపూర్ ఎస్సై మరియు వెంకటాపూర్ పోలీస్ సిబ్బంది తోపాటు జిల్లాకు చెందిన డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణాలో గాని మాదక ద్రవ్యాలు సేవించడంలో గాని పాల్పడినట్లైతే ఆ వ్యక్తుల గురించి సమాచారం అందించాలని కోరారు.ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతాయనీ తెలపడం జరిగింది.

## భూ కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

- గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసిన మైలారం మాజీ సర్పంచ్ ప్రసాద్

**శాయంపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో దూదిపాల బుచ్చిరెడ్డి అనే వ్యక్తి భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆ గ్రామ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్‌లు ఆరోపించారు. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ... గ్రామంలోని దళితుల వ్యవసాయ భూమి, శ్మశాన వాటికలోని కొంత భూమిని బుచ్చిరెడ్డి ఆక్రమించుకున్నాడని తెలిపారు. అంతేగాక హుస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు జరుగుతున్న కట్ట మరమ్మతు పనులను నిలిపివేశారని, కట్టను జేసీబీతో తవ్వించి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడని చెప్పారు. దళితులకు చెందిన భూమిని కొనుగోలు చేశాడని, కానీ కొనుగోలు చేసిన భూమి కాకుండా మిగిలిన భూమిని అక్రమంగా కబ్జా చేశాడని, ఇదేంటని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని వెల్లడించారు. సాగు భూమి పక్కనే ఉన్న పిల్లకాలువను సైతం ఆక్రమించాడని తెలిపారు. అధికార పార్టీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అండదండలతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి బుచ్చిరెడ్డి ఆక్రమించుకున్న భూములపై సర్వే చేయాలని కోరారు. శ్మశాన వాటికకు, చెరువు కట్టకు హద్దులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిపాల తిరుపతిరెడ్డి, దూదిపాల రాజిరెడ్డి, అరిజెల సాంబరెడ్డి, పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతులు

## ఆందోళన చెందవద్దు

- 11 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని జంబుగా రైతు వేదిక వద్ద పంపిన అవుతున్న యూరియా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో యూరియా పంపిణీ గురించి మాట్లాడారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ తో యూరియా గురించి మాట్లాడినట్లు వివరించారు. 1100 మెట్రిక్ టన్నుల యూరియా సిర్పూర్ నియోజకవర్గానికి వస్తుందని తెలిపారు. దీంతో రైతులందరికీ ఎరువులు సరిపోతాయని పేర్కొన్నారు.

## జిఎం కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే కార్యక్రమం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జి జిఎం కూర్మ రాజేందర్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ల ఇంజనీర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి జిఎం మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటామని, హైదరాబాదును మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించడంలో,విశాఖపట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో విశ్వేశ్వరయ్య పాత్ర గొప్పదని, విశ్వేశ్వరయ్య పర్యవేక్షణలో కావేరీ నది పై నిర్మించిన కృష్ణరాజసాగర్ ఆనకట్ట అప్పట్లో ఆసియా ఖండంలోనే అతిపెద్దదని,ఆయన దేశానికి చేసిన కృషికి 1955లో భారతదేశ అత్యునత పురస్కారం భారతరత్న లభించిందని తెలియజేసారు.అనంతరం ఏరియా వర్క్ షాప్ డిజీఎం రవీందర్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర రెడ్డి,ఏజెంట్లు శ్రీధర్, జి రవి కుమార్,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఏరియా డిజిఎంలు రాజన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



**తొర్రూర్ , సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కి వినతి పత్రం అంద జేయడం జరిగింది. 2010 సంవత్సరాని కి ముందు ఉద్యోగం లో ప్రవేశించిన ఉపాధ్యాయుల కు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మిన హాయింపు ఇవ్వాలని తపస్ మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ల ద్వారా ప్రధానమంత్రి కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.కొద్ది రోజులు గా ఉపాధ్యాయ లోకాన్ని ఆలోచింప చేస్తున్న అంశము టెట్ పరీక్ష పై దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు దాని ప్రకారం తీర్పు ఇచ్చిన నాటికి 5 సంవత్సరం ల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు తమ క్యాడర్ లో అవసరమైన టెట్ పరీక్ష క్వాలి ఫై అయి ఉండాలి.కాని 2010 సంవత్సరం నకు ముందు గా వృత్తి లో ప్రవేశించిన వారికి ఎన్ సిటిఈ సంబంధిత పరీక్ష కు మిన హాయింపు ఇచ్చింది.కనుక ఎన్ సిటి ఈ మార్గదర్శకాల కు అను గుణంగా అర్హులైన ఉపాధ్యాయుల కు టెట్ పరీక్ష నుండి ఉపశమనం కలిగే లా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసు కొని మేలు చేయాలని ఈ రోజు అనగా 15.సెప్టెంబర్.2025 న రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా అఖిల భారత రాష్ట్రయ శైక్షిక్ మహా సంఘ్ అనుబంధ సంఘాలు తెలంగాణ నుండి తపస్ ప్రధాన మంత్రి కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు-జంజిరాల. నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమం లో చిన్నగూడూరు గూడూరు మండల అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు,కొరివి మండల ప్రధాన కార్యదర్శి కందగట్ల.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండ లంలోని పెర్కప ల్లి గ్రామానికి చెందిన కర్రెశంకరయ్య (50) అనే వ్యక్తి సోమవారం విద్యు త్ షాక్ తగిలి మృతి చెందారు. నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా తలుపు బిగిస్తుండగా చేతికి విద్యుత్ వైర్ తగిలి పట్టేసింది. గ్రామస్తులు కర్రతో కొట్టిన ఫలితం లేకుండా పోయింది. కింద పడిపోయిన శంకర్ ను హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శంకర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు శంకర్ కు భార్య, కూతురు ఉన్నారు. కరెంటు షాక్ తో మృతి చెందిన శంకర్ నిరుపేదల కుటుంబానికి చెందిన వాడని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుం బం వేడుకుంటుంది.

## కృష్ణావతారములో దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రం లోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమ వారము శ్రీ కృష్ణ తిరునక్షత్రం సందర్భంగా స్వామివారు శ్రీ కృష్ణావ తార ములో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. సాయంకళవేళలో ఊయల సేవ, విష్ణు సహస్రనామ పారాయణము, ద్వాదశారాధన తీర్థ ప్రసాద గోష్టి అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించికున్నరు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యు లు గణగోని రమేష్ , వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్ రెడ్డి, గోలి రాశేఖర్, దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధానార్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకు లు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# యురియా కొరథకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే కారణం

- **రాష్ట్రం లోని ప్రతిపక్ష నాయకులు మాటలు నమ్మి రైతులు మోసపోవదు.**

**పర్వతగిరి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** బిజెపి, బిఆర్ఎస్ ధోస్తి మూలంగానే రైతులకు యూరియ కొరత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పై కక్ష సాధింపు చేర్యాలకు పాల్పడుతున్న బిజెపి, బిఆర్ఎస్ లకు ప్రజలే భూది చెప్తారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మా ప్రజా నాయకుడు ఎం ఎల్ఎ కేఆర్ నాగరాజు సారథ్యంలో ఈ ప్రాంత రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతులకు కావలసిన ఎరువులు గాని సబ్సిడీ విత్తనాలు గాని సబ్సిడీ పనిముట్లు సాగునీరు అనేక రకాలుగా సంక్షేమ పథకాలు రైతులకు అందించే విధంగా మా శాసనసభ్యులు పనిచేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ప్రతిపక్ష నాయకులు కావాలని రైతులను రెచ్చగొడుతున్నారని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మన మండలనికి రావాల్సిన ఎరువులు ఎక్కువనే వచ్చాయని చుట్టుపక్క మండలాకు చెందిన రైతులు మన ధగరికి రావడం వల్ల మన రైతులకు కొంత ఇబ్బంది పడుతున్నా మాట వాస్తవమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. మన రాష్ట్రానికీ రావలసిన యూరియా ఇతర ఎరువులు గాని కేంద్ర ప్రభుత్వం ఇవ్వటం లేదని, కేంద్రం మెడలో వంచి మనకు రావాల్సిన ఎరువులు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్లో ధర్నాలు చేసి నరేంద్ర మోడీని నిలదీశారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు మనందరి క్షేమాలు కోరే ప్రజా ప్రభుత్వానికి మనందరం అండగా నిలబడి ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన అభిమాన నాయకుడు కేఆర్ నాగరాజు నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతులు ఈ ప్రాంత పేద బడుగు, బలిన వర్గాలను ఏమాత్రం పట్టించుకోలేదని మా ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల వచ్చే విధంగా మేము పనిచేస్తున్నామని అనిల్ రావు తెలిపారు ప్రతిపక్ష నాయకులు మాటలు నమ్మి రైతులు రైతు కూలీలు, రైతు సంఘం నాయకులు, కౌలు రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కుసం రాంచందర్ సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు సీనియర్ నాయకులు సునీల్ రావు మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఉపాధ్యక్షుడు చనమాల నరసయ్య, బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్, సురేందర్రావు, అజయ్ రావు మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు నరెడ్ల సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ వంగ సాయికృష్ణ యాదవ్, పోకల శంకర్, బొట్ల వెంకన్న, జంగా సాంబయ్య తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దౌర్జన్యాలు భూకబ్జాలు చెయ్యలేదు మా ఎమ్మెల్యే

- **ఖబర్దార్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
- **నీ అవినీతి అక్రమాలే నీ పతనం**
- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ హెచ్చరిక**



**ఆత్మకూర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలో దౌర్జన్యాలు గూండాయిజం భూకబ్జాలు చేసి దోచుకున్న నీవు మచ్చలేని మా ఎమ్మెల్యేని విమర్శిస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాజీ ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డి నీ హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలపై దౌర్జన్యాలు గుండాయిజం చేసి భూకబ్జాలకు పాల్పడ్డామన్నారు. నీ అవినీతి అక్రమాలే నీకు గుణపాఠం చెప్పిన నీకు బుద్ధి రాలేదన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ మారకుంటే పాలకవర్గని రద్దు చేయించిన తప్పుడు మాటలు మాట్లాడుతున్నావా అంటూ మండిపడ్డాడు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సొసైటీలను ఏ విధంగా అభివృద్ధి చేయాలి రైతులకు అందుబాటులో యూరియా ఏ విధంగా అందించాలని అవగాహన కల్పించిన కూడా విధులను మరిచి నిధులను దోచుకున్న చైర్మన్ లను తొలగించడం తప్ప అంటూ ప్రశ్నించారు. నీలాగా అవినీతి చేయడం అవినీతిపరులకు మద్దతు ప్రకటించడం మా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి తెలియదన్నారు. నీతి నిజాయితీపరులకే ఆయన అండగా నిలుస్తాడు తప్ప అవినీతిపరులను దరిదాపుల్లో కూడా రానివ్వ రన్నారు. ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి పరకాల నియోజకవర్గంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. పరకాల నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే తిప్పికొడతా రన్నారు. బిఆర్ఎస్ నాయకులను మా పార్టీలోకి రావాలని ఏ రోజు పిలువ లేద న్నారు. వారే మా పార్టీలో చేరాలని తహతలాడుతున్నారని అది గుర్తించి మాట్లా డాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి హితవు పలికారు. పరకాల నియోజ కవర్గంలో పది సంవత్సరాలు నీవు నీ అనుచరులు చేసిన దాడులు దౌర్జన్యాలను, భూకబ్జాలను అవినీతి అక్రమాలను నియోజకవర్గ ప్రజలు మరువలేదన్నారు. మళ్లీ ఎన్నికల్లో నిలబడితే నీకు డిపాజిట్ గల్లంతవుతుందని భయంతో మాట్లాడుతున్నాడు అని అన్నారు.

# ఘనంగా జనగామ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మహోత్సవం



**జనగామ ప్రతినిధి, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఈరోజు జనగామ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మహోత్సవం మండల విద్యాశాఖాధికారి గురిజాల శంకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో ఎంపీడీవో ఉప్పుగళ్ల సంపత్ ముఖ్య అతిథిగా మరియు జనగామ జిల్లాలోని సోదర ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మహిపాల్ పిఆర్టియు, చంద్రశేఖర రావు యుటిఎఫ్, షాడ రవి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, కొయ్యడ వేణుగోపాల్ పండిత పరిషత్, గంగిశెట్టి మనోజ్ కుమార్ తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనగామ మండలం నుండి 25 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానం చేసారు. ఇదే కాకుండా జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్నటువంటి జనగామ మండల ఉపాధ్యాయులు 8 మందిని మరియు 2025 విద్యా సంవత్సరంలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు పదిమందిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఉప్పుగల సంపత్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచుతూ విద్యార్థుల సమగ్ర అభివృ ద్ధికి అంకితభావంతో పనిచేస్తూ మారుతు న్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అం దిపుచ్చుకొని విద్యార్థులను మరింత ఉన్నతు లుగా తీర్చిదిద్దాలని ఈ అవార్డులు మీకు మరింత బాధ్యతను పెంచుతాయని జనగామ జిల్లాలోని మన జనగామ మండలం విద్యాభివృద్ధిలో ముందంజలో ఉండాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి నూతనంగా కొత్త కొత్త విషయాలు ఏలాంటిదాన్ని అందరు కూడా ట్రైనింగ్లు పొంది వాటి ఫలితాలు తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనగామ మండల సంఘ బాధితులు బోగ్గారపు శ్రీనివాస్ చొక్కాయ్య, శ్రీనివాసు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న హాస్టల్ వర్కర్స్ నిరవధిక సమ్మె




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన హాస్టల్ వర్కర్స్ నిరవధిక సమ్మె కొనసాగుతుంది. భూపాలపల్లిలో సోమవారం జరిగిన సమ్మెలో జిల్లా అధ్యక్షుడు కిషన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలకు పైగా జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని, ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని కోరారు. 212 జిఒ ను సవరించి, 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మినెంట్ చేయాలని, మిగతా వారందరికి నల్గొండ జిల్లాలో ఇస్తున్న విధంగా టైం స్కేల్ ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ విధానం అమలు చేయొద్దని తెలిపారు. 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన గిరిజన కార్మికుల వేతనాలు నెలకు రూ4 వేల నుండి 15 వేల వరకు తగ్గుతున్నాయని, ఆ జీఓ ను వెంటనే నిలిపి వేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు బోడ పద్మ, విజయ, బొచ్చు స్వరూప, స్వామి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో గ్రామాలు ఆదర్శంగా నిలవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రతి గ్రామం, పంచాయతి, పట్టణాలు అన్ని స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న స్వచ్ఛత హీ సేవ - 2025 కార్యక్రమాలపై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. స్వచ్ఛతతో పల్లెలు మెరువాలని, కార్యక్రమాలు పకడ్బందీగా జరుగాలని చెప్పారు. స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో గ్రామాలు, మున్సిపాలిటీలో కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్ లను క్లీన్ చేయడం, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ మహోన్నత కార్యక్రమంలో అన్ని శాఖల భాగస్వామ్యంతో వివిధరకాల కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పరిశుభ్రతను తమ వ్యక్తిగత, సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు

- అన్యాక్రాంతం కాకుండా కాపాడండి
- గాంధీనగర్ రైస్ మిల్ లావాను పట్టా భూమిపై విచారణ జరపాలి
- తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురం, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని చెల్పూర్ శివారులోని ప్రభుత్వ భూమిని అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తున్నారని సోమవారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనచేసుకొవాలని చెల్పూర్ శివారులోని రామసముద్రం చెరువు, ప్రభుత్వ క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఉన్న చెల్పూర్ పెద్దాపూర్ ప్రధాన రహదారి వెంట ఉన్న సుమారు ఒక ఎకరం భూమిని చెల్పూర్ లో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకుడు, ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిని కబ్జాలో భాగస్వామ్యున్ని చేసి తన పేరునే ఉందని ప్లాట్లు చేసి అమ్మడం జరుగుతుందని తెలిపారు .ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం కూడా జరుగుతుందని ఈ విషయమై కొంతమంది దళిత కుటుంబాలు 2025ఎప్రిల్ 21 లో జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆర్డిఓ రవి కి పంచాయతీ కార్యదర్శి కి కూడా వినతి పత్రాలు అందజేశారని ఈ సందర్భంగా తెలిపారు. సంబందీత భూమిని పేదలకు పంచాలని విజ్ఞప్తి చేశారని తద్వారా రెవెన్యూ అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమని నిర్ధారణ చేసి అక్రమ కట్టడాలను జెసిబి తో కూల్చే సమయంలో రెవెన్యూ అధికారులకు అధికార పార్టీ నాయకుల నుండి ఫోన్ రావడంతో తిరిగి వెనక్కి వెళ్లడం జరిగిందని మళ్లీ అక్కడ కొత్త కట్టడాలను నిర్మిస్తూ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుందని సుమారు రెండు మూడు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని అధికారులు తక్షణమే తమ అధీనంలోకి తీసుకొని పేద ప్రజలకు లేదా ప్రజా అవసరాలకు వినియోగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా మండల కేంద్రం సమీపంలోని బురకాల గూడెం వద్ద రైస్ మిల్లు నిర్మించిన భూమిలో లావాను పట్టా భూమి ఉందని ఆ భూమిపై కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మూడు నాలుగు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని మా దృష్టి కూడా రావడం జరిగిందని తెలిపారు.అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై ఈ ప్రభుత్వ భూమిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న వ్యక్తికి అప్పగించాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు, పల్లె బోయిన సదయ్య ,గాజర్ల చింటూ గౌడ్,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసియస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాల పంపిణీ




**మహదేవపూర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫ్యాక్స్ చైర్మన్ చర్ల తిరుపతిరెడ్డి. ఆద్వర్యంలో మండలంలోని రైతులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పంట పొలంలో రైతులు యూరియా బస్తాలు వేసేందుకు సూరారం. కాళేశ్వరం గ్రామాల్లో అందుబాటులో ఉంచి సోమవారం గ్రామాల్లోని రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పలిమెల మండల కేంద్రంలో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని యూరియా రైతులకు సహకారములు అందించే విధముగా కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుప్ర జ్యోతి. ఏఈఓ లు ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈఓ రాజబాబు తన సిబ్బంది ఉన్నారు.

# ఎస్పికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ డైరెక్టర్ యాశ్వంత్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ ను సోమవారం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి తెలిపారు.

# పోగొట్టుకున్న చరవాణి అందజేత

**చిట్యాల /మొగుళ్లపల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** చరవాణిని పోగొట్టుకున్న భూపాలపల్లికి చెందిన హరీష్ అనే వ్యక్తికి మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ సోమవారం అప్పగించారు.30 వేల విలువైన తన సెల్ ఫోన్ ను భూపాలపల్లికి చెందిన హరీష్ అనే వ్యక్తి మొగుళ్ళపల్లి మండల శివారులో పోగొట్టుకుని, ఇటీవల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్, సీఈఐఆర్ ఆపరేటర్ జ్యోతిని ట్రేస్ చేసి ఫోన్ ను కనుగొనాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు స్పందించిన కానిస్టేబుల్, సీఈఐర్ ఆపరేటర్ జ్యోతి స్పందించి చాకచక్యంగా ఫోన్ ను ట్రేస్ చేసి కనుగొన్నారు. సోమవారం సెల్ ఫోన్ ను పొగోట్టుకున్న వ్యక్తికి ఎస్ఐ అందించారు. కాగా కాకచక్యంగా ఫోన్ ను ట్రేస్ చేసి కనుగొన్న కానిస్టేబుల్ జ్యోతిని ఎస్ఐ అశోక్ అభినందించారు.



## లయన్స్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయుడు రాగి శశిధర్ కు ఘన సన్మానం




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ సైన్స్ ఉపాధ్యాయుడు రాగి శశిధర్ ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు శశిధర్ ను తోటి ఉపాధ్యాయులు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.రాగి శశిధర్ గతంలో పనిచేసిన మల్లంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ హరిత పాఠశాల గా ఎంపిక అయి 2 లక్షలు నగదు బహుమతి గా అందుకోవడంలో ముఖ్య పాత్ర వహించారు.10వ తరగతి లో 100 శాతం గత పది సంవత్సరాల నుండి సాధించారు. ఇన్స్పైర్ సైజ్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర స్థాయికి విద్యార్థులు ఎంపిక కావడంతో గైడ్ టీచర్ గా వ్యవహరించారు.మల్లంపల్లి, ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులకు 15వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.గతంలో పనిచేసిన ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు, ఏడు తరగతి గదులకు సీలింగ్ ఫ్యాన్లు, పిల్లలందరికి కంపాక్స్ బాక్సులు, ఎగ్జామ్ పాడ్ లు, పెన్నులు సొంత ఖర్చులతో అందజేశారు.ప్రైమరీ పాఠశాలలో కుర్చీలు, పాఠశాలకు అవసరమైన ప్రాథమిక అవసరాలు బ్లాక్ బోర్డు లాంటివి సమకూర్చారు.బడి బాటలో పిల్లలను చేర్పించడం, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం,సాఫ్ట్ బాల్ లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు.

## యూరియా కోసం రైతన్నలకు తప్పని తిప్పలు...!

- లింగగిరిలో రాత్రి వేళలో యూరియా కోసం బారులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** యూరియా కోసం రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. చెన్నారావుపేట, పాపయ్య పేట, ఉప్పరపల్లి, లింగగిరి, అమీనాబాద్ గ్రామాలలోని సొసైటీ గోదాముల వద్దకు యూరియా బస్తాలు వచ్చాయని తెలియడంతో రైతులు క్యూ లైన్ లలో బారులు తీరి నిలబడ్డారు. లింగగిరి గ్రామంలో ఆదివారం రాత్రి నుండే క్యూ లైన్ లో నిలుచున్నారు. చివరకు చేసేది ఏమీ లేక పోలీసుల పహారా నడుమ సొసైటీల నిర్వాహకులు రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. క్యూ లైన్లలో నిలబడ్డ కూడా రైతులకు యూరియా బస్తాలు దొరకకపోవడంతో నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. యూరియా బస్తాలను సరిపడా తెప్పించి అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పెన్షన్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేత

**దస్తురాబాద్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** నూతన పెన్షన్లు మంజూరు చేయాలని సోమవారం మండల ఎంఆర్పిఎస్ నాయకులు పెన్షన్ దారులతో కలిసి స్థానిక తహసిల్దార్ బత్తుల విశ్వంబర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన నూతన పెన్షన్లు అమలు చేయలేదు, మంజూరు చేయలేదని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వితంతువు, వృద్ధుల, వికలాంగుల పెన్షన్లతో పాటు ఇతర పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టో లో కూడా వాగ్దానం చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన మాట ప్రకారం పెన్షన్లు ఏమాత్రం పెంచలేదని వారు తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన ప్రస్తుత పెన్షన్ సరిపోక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం అర్థం చేసుకొని పెన్షన్లను మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ మెంబర్ క్రాంతి కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను సిఎస్సి కి కేటాయించాలని

- రాపెల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను (కామన్ సర్వీస్ సెంటర్ )సిఎస్సి కి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని అందించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి సమస్యలను సిఎస్సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు కొన్ని రాష్ట్ర సర్వేలకు సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తున్నామని . మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ ఉన్నాం తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో ఉన్న 13000 లు ఉన్నాయి. కాబట్టి అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది అలాగే అలాగే ఆన్లో చేసుకునే సమయంలో వారికి సమయం వృధా కాకుండా ఒక గ్రామం నుంచి మండలానికి వెళ్లకుండా ఆర్థిక భారం కూడా తగ్గుతుంది ప్రజలకు అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలని గ్రీవెన్స్ సెల్ ద్వారా వినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో టిసివిడిఎస్ఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుకొన్నే రామకృష్ణ, వగలబోయిన కృష్ణ, జిల్లా వి ఎల్ ఈ ఎస్ అనుపమహేందర్, తీగల అశోక్, భాష పాక విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు కై తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ



**మల్హార్,సెప్టెంబర్ 15(జనంసాక్షి):** వికలాంగులు, వృద్ధులు, వితంతు, పింఛన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రదాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి పెన్షన్ల పెంపు కై తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రెండు వేల పెన్షన్ 4 వేలు అదే విధంగా 4వేల పెన్షన్ 6కి, నరాల బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవన్నారు. పెన్షన్స్ పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వి. హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు కన్నవేని లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంథని సమ్మయ్య, ఎమ్మెర్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కన్నూరి సారయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు రాగం విజయకుమార్, ఎమ్మెఎస్ఎఫ్ మల్హార్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు, ఎమ్మార్పీఎస్ తాడిచెర్ల గ్రామ అధ్యక్షులు ఖమ్మంపల్లి సందీప్, నాయకులు నారమల్ల నవీన్, జంగం పోచయ్య, విహెచ్. పి.ఎస్ నాయకులుఎడ్ల సారక్క, సొంగు ఐలన్న పాల్గొన్నారు.

# పార్ట్ టైం వర్కర్లకు పర్మినెంట్ చేయాలి

- టైంమ్స్ స్కేల్ ఐనా చేయాలి.
- జీవో నెంబర్ 64 ను ఉపసంహరించుకోవాలి.
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్.







**ఏటూరునాగారం, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** నాలుగో రోజు నిరవధిక సమ్మెను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ శాఖ పరిధి లోని ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్స్ లో రాష్ట్రవ్యాప్తంగా 3,070 మంది డైలీవేజ్, కాంటిజెంట్, పార్ట్ టైం తదితర పేర్లతో సుమారు 30, 35 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వీరందరూ గత అనేక సంవత్సరాలుగా పర్మినెంట్ కోసం వారిని పర్మినెంట్ చేయకపోగా ప్రస్తుతం వారి వేతనాలు తగ్గించాలని చూస్తున్నారన్నారు. వారిని అవుట్సోర్సింగ్ లోకి మార్చే ప్రయత్నం చేసి వారికి ఉద్యోగ భద్రత లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు. ఫలితంగా వారి హక్కులు కోల్పోతారన్నారు. ఈ నేపధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని లేదా టైం స్కేల్ వర్తింపజేయాలని నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులు ఐటిడిఏ ముందు ధర్నా చేసి ఏపీవో వసంతరావు కు మెమోరాండం సమర్పించారు. నాలుగో రోజు సమ్మెకు సంఘీభావం మద్దతు తెలియజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల ఏటూరు నాగారం డివిజన్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కోరం చిరంజీవి, తోలెం కృష్ణయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ నాయకులు ఎం నాగలక్ష్మి, కె భాగ్యలక్ష్మి, సారబాబు, ఇందిర, సుమలత, విజయలక్ష్మి, సత్యవతి, సరోజన లతోపాటు ఆరు మండలాలకు సంబంధించిన 80 పాల్గొన్నారు.

# పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి

చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని తెలిపారు. జాతర సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, గత జాతర సందర్భంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు, దేవాదాయశాఖ అధికారులు ఆర్కియాలజీ అధికారుల తో పలు దఫాలుగా సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంలో పలు రకాల నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. పూర్తిస్థాయి లో డిపిఆర్ తయారు అయిన అనంతరమే పనులను వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనుల్లో ముగిస్తామని తెలిపారు. గిరిజన పూజారులు, భక్తుల విశ్వాసం దెబ్బ తినకుండా ఆలోచనలు చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు నిలిచిపోయేలా మంచి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, పనులు ప్రారంభం ప్రారంభించక ముందే పలువులు పలు రకాల ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెరకెక్కిందని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, దట్టమైన అడవి ప్రాంతం తో పాటు పలు రకాల పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. గద్దెల ప్రాంతంలో చిన్న గద్దెలను మాత్రమే కొంత మార్పిడి చేసే అవకాశం ఉందని, గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని, ప్రపంచ వ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నదని అన్నారు. ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకునే పనులను ప్రారంభించడం జరుగుతుందని, మేడారం ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరారు. ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అటవీ శాఖ వారు ఏకో పార్కును ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రాంతం రానున్న రోజులలో అందనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41మంది రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచాల్సిందే

● ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి, విహెచ్పిఎస్ సంఘాల డిమాండ్



బచ్చన్నపేట సెప్టెంబర్ 15 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ నాలుగు వేల నుండి 6000 వరకు పెంచుతాను అన్న కాంగ్రెస్ సర్కార్ ఇంతవరకు పెంచలేదని బచ్చన్నపేట మండల తహసిల్దార్ కు సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కామెడీ సిద్దారెడ్డి అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇంచార్జ్ పాకాల కుమారస్వామి మాట్లాడుతూ పెన్షన్దారుల పెన్షన్ పెంపు కోసం రెండు వేల పెన్షన్ 400 పెన్షన్ 6000 వరకు బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తానని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 22 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవు సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ దారుల పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. పెన్షన్ పెంచని పక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ.ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బంగారం చిరంజీవి మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ. విహెచ్పిఎస్ నాయకులు కనకయ్య కంటెం, విహెచ్పిఎస్ ఒగ్గు సిద్దిరాములు, వెంకటేష్ యాదగిరి. షాబుద్దీన్.ఏనుగుల నాగరాజు, మహేష్. సతీష్. మహేష్ పాకాల రమేష్ ఉన్నారు.

## అధైర్య పడవద్దు.. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,బీరం శ్రీపాల్ రెడ్డి,బొల్లికొండ మధు,వాంకుడోత్ కొమ్మాలు,అర్రేం వీరస్వామి, బోయినపల్లి సతీష్ రావు,బూడిగే సతీష్ గౌడ్, చంటి స్వామి,మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, నాయకులు, కార్యకర్తలు,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచాలని తహసీల్దార్‌కు వినతి

పాలకుర్తి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) : ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ, సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఎమ్మార్పీఎస్. విహెచ్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చెరిపెల్లి యాదగిరిస్వామి. విహెచ్పీఎస్ జిల్లా నాయకుడు బొంకూరి ఉప్పలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేయూత పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రూ.4 వేల నుంచి రూ.6 వేలు, వృద్దులు. వితంతువులు. ఒంటరి మహిళలకు 2 వేల నుండి 4 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ నాగేశ్వరావారికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సంధ్యారాణి, దిండిగాల వెంకన్న, దండు రాంచంద్రం. జలగం నరేష్, శివరాత్రి వెంకటేష్, నర్సయ్య, సత్తయ్య. సురేష్, వినోద, ఐలమ్మ, కొమరమ్మ, వీరమ్మ. తదితరులు ఉన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ



ఖానాపూర్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి) : పోషన్ బి పడాయి బి కార్యక్రమం లో భాగంగా ఖానాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ శ్రీలత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన శిక్షణ తరగతులలో పిల్లల పెరుగుదల పోషకాహారం పై అవగాహన కల్పించామన్నారు. అలాగే ప్రీస్కూల్ విద్య పై కూలంకుష%శీ%గా వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్యామల, రజినీ లతోపాటు ప్రాజెక్టు పరిధిలోని ఖానాపూర్, పెంబి, మామడ మండలంకు చెందిన అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) : తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 78 మంది లబ్ధిదారులకు 78,09,048 రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పెళ్లిళ్లు గౌరవప్రదంగా జరిగేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర జాగృతి రెడ్డి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పెంటపూర్తి ప్రదీప్ రెడ్డి



భీమదేవరపల్లి సెప్టెంబర్15(జనం సాక్షి) : రాష్ట్ర జాగృతి రెడ్డి సంఘం వ్యవస్థాపకుడు బుట్టగిరి మాధవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అల్ల ఉప్పల్ రెడ్డి సంయుక్తంగా హైదరాబాద్ రెడ్డి సంఘం కార్యాలయంలో సోమవారం పెంటపూర్తి ప్రదీప్ రెడ్డికి హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నేతలు ప్రదీప్ రెడ్డిని అభినందించారు. ఈ నియామకంతో హనుమకొండ జిల్లాలో రెడ్డి సంఘం కార్యకలాపాలకు మరింత ఊపు వస్తుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.రెడ్డి సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## మామిండ్ల రమేష్ మృతి బాధాకరం

గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి రాంనగర్ కాలనీకి చెందిన మామిండ్ల రమేష్ గౌడ్ మృతి చెందడం బాధకరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. రాంనగర్ కాలనీలో సోమవారం మామిండ్ల రమేష్ దశదినకర్మలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ రెండునెలల క్రితమే మామిండ్ల రాజేశ్వర్ అనారోగ్యంతో మృతిచెందగా, తండ్రికి కర్మకాండలు నిర్వహించిన రమేష్ తిరిగి హైదరాబాద్ కు వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం విచారకరమన్నారు. రమేష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు గౌడ్, మాజీ కౌన్సిలర్ ముంజాల రవీందర్ గౌడ్, నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, శ్రీపతి చంద్రమౌళి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఏరుకొండ ప్రకాష్ గౌడ్, ఏరుకొండ విజేందర్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

● ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్టులు పంపిణీ



గణపురం, సెప్టెంబర్ 15 (జనం సాక్షి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య సహకారంతో టీ-షర్టుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 80 మంది విద్యార్థులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఈ పాఠశాల గతంలో నా విద్యా జీవనానికి స్ఫూర్తిగా నిలిచిందని, ఈ పాఠశాలను జిల్లాలో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని రానున్న రోజుల్లో సెమీ-రెసిడెన్షియల్ స్కూల్‌గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ కిష్టయ్య ఈ దాతృత్వ చర్య సమాజంలోని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. అనంతరం కళా ఉత్సవంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జగదీశ్వర్ అనే విద్యార్థికి రూ. 3వేల ఆర్థిక సాయాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేను సతీష్ కుమార్, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గౌడ్ భూపాలపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.